# వేదాంతశాస్త్రము ఒకటి – నాల్గవ మాడ్యుల్ – దేవుని ప్రణాళిక మరియు ఆయన కార్యములు

## చర్చా ప్రశ్నలు

1. ఈ పాఠములో మీకు బాగా నచ్చిన, లేక మీరు ముఖ్యముగా నేర్చుకొనిన విషయము ఏమిటి? మీకు ఎలాంటి ప్రశ్నలు ఉండినవి?

2. ఎంత వరకు మనుష్యులు దేవుని మరియు ఆయన కార్యములను ప్రభావితము చేయగలరు? దేవుని సార్వభౌమత్వమును గురించిన మీ అవగాహనను ఇది ఎలా రూపిస్తుంది?

3. దేవుడు తన మనస్సును మార్చుకొనుట అంటే ఏమిటి? మీ జవాబుకు బైబిల్ ఆధారములను ఇవ్వండి.

4. మీరు లేక మీ సన్నిహితులు దేవునికి అవిధేయత చూపిన ఒక సమయమును గురించి ఆలోచించండి. దానికి త్వరిత పరిణామాలు ఏమిటి? మీ కొరకు లేక మీ ఆప్తుల కొరకు దేవుని ప్రణాళికల మీద ఈ అవిధేయత ఎలాంటి ప్రభావము చూపిందని మీరు భావిస్తున్నారు?

5. దేవుని సార్వభౌమత్వము మరియు మానవ స్వేచ్ఛ విషయానికి వస్తే, మీరు ఎక్కువగా దేనిని ఉద్ఘాటిస్తారు? మీరు రెంటి మీద ఉద్ఘాటన పెట్టుటలో ఏమి సహాయపడుతుంది?

6. దేవుని శాసనముల క్రమములో విభిన్నమైన అభిప్రాయములను సమీక్షించండి. ఏ అభిప్రాయం మీకు ఎక్కువ తార్కికముగా అనిపిస్తుంది? ఎందుకని? మీ అభిప్రాయము మీ జీవితము మరియు పరిచర్యలో ఎలాంటి మార్పును కలిగిస్తుంది?

7. దేవుడు నిత్య రక్షణతో సహా సమస్తమును ముందు నుండే నిర్ణయించాడని లేఖనములు బోధించుచున్నాయి. దేవుని శాసనములకు ఆధారము ఏమైయున్నదని మీరు నమ్ముతున్నారు? అవి మన ఎంపికలను గురించి ఆయన

కలిగియున్న జ్ఞానము మీద ఆధారపడియున్నాయా లేక ఆయన సంతోషము మీద ఆధారపడియున్నాయా?

8. దేవుడు మీ కొరకు మరియు ఆయన సృష్టి కొరకు నిత్యమైన ప్రణాళికను కలిగియున్నాడని తెలుసుకొనుట మిమ్మును స్వతంత్రులను చేస్తుందా లేక పరిమితము చేస్తుందా? మీ జవాబును వివరించండి.

9. దయ్యములు ఉనికిలో ఉన్నాయి మరియు మన లోకమును అనేక విధాలుగా ప్రభావితము చేస్తాయి. విశ్వాసులముగా మనము మన జీవితము మరియు పరిచర్యలో దయ్యపు శక్తులతో ఎలా పోరాడాలి?

10. ఆయన సృష్టిలో దుష్టత్వము ఉనికిలో ఉన్నప్పటికీ, దేవుడు పరిశుద్ధుడు మరియు మంచివాడని మరొక వ్యక్తికి మీరెలా వివరించగలరు? దేవుడు కీడును ఎందుకు అనుమతిస్తాడు అనుటను గురించి మీకున్న అవగాహనతో మీరు సంతృప్తికలిగియున్నారా?

11. క్రీస్తు యొక్క నమ్మకమైన అనుచరులు దేవుని యొక్క అసాధారణమైన దైవకృతమును అనుభవించుటకు కూడా సిద్ధముగా ఉండాలి అని పాఠం బోధిస్తుంది. మీ జీవితములో దేవుని అసాధారణమైన దైవకృతమును మీరెప్పుడైనా అనుభవించారా? ఒకవేళ అనుభవించిన యెడల, ఆ అనుభవము మిమ్మును ఎలా మార్చింది?

**సమీక్ష వాక్యములు:** బైబిలు దృష్టికోణములు: దైవిక స్వతంత్ర శ్రేష్టత లేక సర్వోత్కృష్టత. ఈ భావనలో దేవుని ప్రణాళికలో సమస్తము భాగమైయున్నవి. అది చారిత్రిక సందర్భములలో అభివృద్ధి చెందదుగాని, నిత్యమైనది మరియు మారనిది.

**సందర్భ పరిశీలన:** దేవుడు కోరనిది ఏదీ జరుగదు.

A. దేవుని ద్వారా కీడు కూడా మేలు కాగలదు.

వ్యభిచారము చేసి, ఊరియాను హతము చేయుట ద్వారా దావీదు రాజు పాపము చేసినప్పుడు, దావీదుకు (మరియు దేవుని ప్రజలందరికీ) చెందవలసిన శిక్షను క్రీస్తు సిలువ ఆధారంగా దేవుడు

క్షమించాడు. అయితే, తన శేష జీవితమంతా దావీదు అతని పాపముల పరిణామాలను అనుభవించాడు. అతని కుమారులు కూడా అతనిని చంపుటకు ప్రయత్నించారు. మరొక వైపు, రోమా. 8:28 ప్రకారం, మరియు క్రీస్తు చేసిన కార్యము ఆధారంగా, ఆయన ప్రజల మేలు కొరకు దేవుడు సమస్తమును జరిగించుచున్నాడు. అనగా మనం రాజ్యములోని తదుపరి స్థాయికి చేరినప్పుడు, మనం (నిస్సందేహముగా) వెనుకకు తిరిగి దేవుని నిత్య ప్రణాళికలో సమస్తము — మన పాపము మరియు దాని పరిణామాలు కూడా — మన మేలు కొరకు జరిగాయని చూడగలుగుతాము.

### B. పరిణామాలలో ఎదుగుదల

ఆమె చేసిన ఒక పాపము నుండి ఆమె క్షమాపణ పొందినట్లు భావించలేదు కాబట్టి సెలి సంఘ కాపరిని కలవడానికి వెళ్లింది. "నిన్ను క్షమించమని దేవుని అడిగావా?" అని అతడు ప్రశ్నించాడు. "అడిగాను, కానీ క్షమించబడినట్లు అనిపించుట లేదు" అని ఆమె జవాబిచ్చింది. "బహుశా **నీ** పాపపు పరిణామాల విషయములో నీవు ఎక్కువ భయపడుతున్నట్లున్నావు" అని అతడు జవాబిచ్చాడు. "అవును కావచ్చు" అని ఆమె అన్నది. "నిజముగా క్షమించబడినట్లు భావించుటకు, నేను పరిణామాలను అనుభవించుటకు ఇష్టపడుటలేదు. క్షమించబడుట అంటే దేవుడు పరిణామాలను తొలగిస్తాడని కాదా?" సంఘ కాపరి ఇలా జవాబిచ్చాడు, "దేవుడు మిమ్మును క్షమించినప్పుడు, ఆయన మీ పాపము యొక్క పరిణామాలను తొలగించడు, అయితే వాటి మధ్యలో కూడా మీ మేలు కొరకు కార్యములు చేయుదునని వాగ్దానము చేస్తున్నాడు." ఆయన అలా చేయగలడని మీరు నమ్ముచున్నారా?"

### C. ఆయన భయము కలుగు వేళలో సమాధానము అనుగ్రహిస్తాడు

జనిసే కారు ఆక్సిడెంట్ లో చిక్కుకుంది. ఆక్సిడెంట్ తరువాత, ఆమెకు బాగా గాయాలైయ్యాయిగాని స్పృహ ఉంది. ఆమె కారులో చిక్కుకొనిపోయి కదలలేక పోతుంది. భయము భావన ఆమెలో కలిగినప్పుడు, ఆమె దేవునికి మొర్రపెట్టింది. దేవుడు సమస్తమును నియంత్రించుచున్నాడు, మరియు ఆయన ప్రజల మేలు కొరకు వాటన్నిటిని జరిగించుచున్నాడని తలంచినప్పుడు ఆమెకు గొప్ప సమాధానం కలిగింది. ఒకవేళ ఆమె ఆ క్షణం మరణించవలసియుండినా, దేవుడు మంచివాడు, ఆమె కుటుంబమును పోషిస్తాడు మరియు ఆమెను తన యొద్దకు చేర్చుకుంటాడు.

### D. దేవుడు మన కొరకు ప్రణాళిక కలిగియున్నాడను నమ్మకం

18వ శతాబ్దములో జీవించిన గొప్ప సువార్తికుడైన జార్జ్ వైట్ ఫీల్డ్ కొన్ని లక్షల మందికి సువార్త

ప్రకటించాడు, అనేకసార్లు హంతకులు అతని మీద దాడి చేశారు. ఒకసారి అతని మీద దాడి జరిగిన తరువాత, అతడు ఇలా అన్నాడు, "భూమి మీద మనకు కేటాయించబడిన పని పూర్తైయ్యే వరకు మనం అమర్త్యులము."

**సమీక్ష ప్రశ్నలు:**

1. మిమ్మును క్షమించమని దేవుని అడిగిన తరువాత కూడా ఒక విషయములో దేవుడు మిమ్మును ఇంకా క్షమించలేదని భావిస్తున్నారా? మీరు చేసిన పాపమునకు అనుభవించిన పరిణామాలు దానికి కారణమా? అయిన యెడల, ఈ పాఠం వెలుగులో మీరు ఆ పరిణామాలను మరింత ఉత్తమముగా ఎలా ఎదుర్కొనియుండేవారు?

2. మీ జీవితములో అంతా కీడే జరుగుతుందని మీరెప్పుడైనా భావించారా? ఒక ఉదాహరణ ఇవ్వండి. ఆ పరిస్థితికి మీరెలా స్పందించారు? అన్యాయము వలన మీరు ఎంత శ్రమపడినాగాని, తుదకు దేవుడు దాని వెనుక ఉంటాడు. దేవుడు చింతించుట లేదు. అట్టి పరిస్థితులకు ఉత్తమమైన రీతిలో స్పందించుటలో ఈ పాఠములోని బోధన మీకు ఎలా సహాయపడుతుంది?

3. మీరు ఎదుర్కొన్న ఒక కఠిన — నియంత్రణకు వెలుపల ఉన్నట్లు అనిపించినా — దేవుడు కూడా నియంత్రణలో లేడు అనిపించిన — లేక అన్నట్లు నటించిన — పరిస్థితి ఏదైనా ఉందా? ఉన్నయెడల, అప్పుడు మీరెలా భావించారు మరియు దానికి ఎలా స్పందించారు?

4. దేవుని ఏమియు ఆశ్చర్యపరచదు మరియు మిమ్మును ప్రేమించువాడు సమస్తమును మేలు కొరకు నియంత్రించుచున్నాడు అని తెలుసుకొనుట ఎలా సహాయపడింది — కఠినమైన బాధాకరమైన విషయములు కూడా? ఉదాహరణలను ఇవ్వండి.

5. (లెన్ని) వలె నైపుణ్యత వరము కలిగియుండుట, ఆ వరములో నుండి ఒక విగ్రహమును చేయుటను పోలిలేదు. మీరు మీ వరమును ఒక విగ్రహముగా చేసుకున్నప్పుడు, దానిని మీరు ఎక్కువగా ఉపయోగిస్తారు, ఎందుకంటే అది

చేయుటకు మంచి పని అనిగాక, అలా చేయుట వలన మిమ్మును గురించి మీరు మంచిగా భావించుకుంటారు. మరొక మాటల్లో, మీరు ప్రతి పరిస్థితిలో ఎల్లప్పుడూ దానిని ఉపయోగిస్తారు, అది మీ ఉద్యోగుల మాట వినుట, వారి నుండి నేర్చుకొనుట, మరియు వారిని నమ్ముట కావచ్చు. నియంత్రణ వరమును మరియు పనులను పూర్తి చేయు వరమును ఉపయోగించుట దేవుని నియంత్రణను ఎలా ప్రతిబింబిస్తుందో, మరియు సహాయకరముగా ఉంటుందో చర్చించండి, మరియు సమస్త విషయము నియంత్రణలో ఉన్న దేవుని మహిమ కొరకు దానిని చేయనప్పుడు అది ఎలా హాని కలిగిస్తుంది.

**క్రియా అభ్యాసములు**

1. గత వారములో మీరు చింతించిన ప్రతి సందర్భమును గురించి ప్రతి విషయమును వ్రాయండి. ప్రతి సమయమును ధ్యానించుచూ, మిమ్మును ప్రేమించు దేవుడే సమస్త విషయములను నియంత్రించుచున్నాడు అను వాస్తవమును నమ్ముట ఎంత ఆదరణ కలిగిస్తుందో ఆలోచించండి. ఈ వారము మీరు చింతించునట్లు శోధింపబడుచుండగా, మిమ్మును మీరు ఇలా ప్రశ్నించుకోండి: "ఆయన ప్రజల శ్రేయస్సు కొరకు సమస్తమును — నన్ను కూడా — నియంత్రించు దేవునికి నేను ప్రార్థించగలను మరియు ఆయనను నమ్మగలను కాబట్టి నేనెందుకు చింతించాలి?

2. గత వారములో మీరు గర్వించిన ప్రతి సందర్భమును గురించి ప్రతి విషయమును వ్రాయండి. ప్రతి సందర్భమును ధ్యానిస్తూ, దేవుడు సమస్తమును నియంత్రించుచున్నాడు అను వాస్తవమును నమ్ముట మిమ్మును అభివృద్ధి చేసి, ఆయన రాజ్యమును పెంపొందించుటకు సహాయము చేయు విధంగా గర్వమునకు స్పందించుటలో సహాయము చేయు విధానమును పరిశీలించండి — మీ రాజ్యము లేక లోకములో మీ ఖ్యాతి కాదు.

3. మీ వరములు ఏవని మీరనుకొనుచున్నారొ వ్రాయండి. మీ వరములను గురించి వారేమి ఆలోచిస్తున్నారో మీకు తెలిసిన ముగ్గురిని అడగండి. ఈ రెండు జాబితాలను ఉపయోగిస్తూ, క్రింది అభ్యాసములో మీరు ఉపయోగించు చివరి జాబితాను సిద్ధపరచండి. మీ వరములు మీకు మంచిగా అనిపిస్తుంది కాబట్టి ఉపయోగిస్తున్నారా

లేక ఇతరులకు ఆశీర్వాదముగా ఉండుటకు ఉపయోగిస్తున్నారా అను విషయమును నిర్ధారించుటకు మీకు బాగా తెలిసిన ముగ్గురిని (ముందు ముగ్గురే కావచ్చు) ప్రశ్నించండి. వారిని ఉదాహరణలను ఇవ్వమని అడగండి. ఫలితాలు ఎలా ఉన్నా, వాటి కొరకు ప్రార్థించండి.